క్లుప్తంగా

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థి ప్రతిభ

మధిర: స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా ఇన్ తెలంగాణ వారు సిద్దిపేటలో స్టేట్ లెవెల్ అండర్ 19 గేమ్స్ వాలీబాల్ పోటీల్లో మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి సిహెచ్.త్రివిక్రమ్ తృతీయ స్థానం సాధించాడు. ఈ మేరకు మంగళవారం త్రివిక్రమ్‌ను ప్రిన్సిపాల్ బి.జయదాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.తారియా, అధ్యాపకులు అభినందించారు.

విద్యార్థులకు బ్యాగులు వితరణ



బ్యాగులతో విద్యార్థులు

మధిర: మడుపల్లి హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్పిక్ అండ్ గ్రీన్ స్టార్ ఫెర్టిలైజర్ సహకారంతో జిల్లా ఎగ్జిక్యూటివ్ మేనేజర్ డి.పరుశురాంరెడ్డి, మోహన్ ట్రేడర్స్ అధినేత కటకం రాంబాబు చేతుల మీదుగా విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎల్.అప్పారావు మాట్లాడుతూ... నిరుపేద విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, పుస్తకాలు అందజేయడం అభినందనీయమన్నారు. హెచ్ఎం జి.సుజాత, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా..


మాట్లాడుతున్న లింగాల కమల్‌రాజు

ముదిగొండ: ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తానని మధిర అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు కోరారు. ముదిగొండ మండలంలోని పలు గ్రామాల్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్‌తో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జెడ్పీటీసీ పసుపులేటి దుర్గ, రైతుబంధు సమితి మండల కన్వీనర్ పోట్ల ప్రసాద్, మేడేపల్లి సొసైటీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు జక్కార్, అమరయ్య, ఉషా, అపర్ణ, మందరపు లక్ష్మి, అనంతరాములు, నాయకులు ఎర్రవెంకన్న, దర్శ, పసుపులేటి వెంకట్, వెంకట్రావు, పాము శిల్వరాజు, పాల్గొన్నారు.
అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. యాభైఏళ్లు కాంగ్రెస్ పార్టీలో ఉండి ప్రజలకు సేవచేశానని, ఆత్మగౌరవానికి దెబ్బతినేలా కాంగ్రెస్ అవమానించిందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఖాయమని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరు అందించే దిశగా 11 లక్షల ఎకరాలకు సీఎం ప్రతిపాదన చేస్తానన్నారు.
ఎర్రుపాలెం: మండలంలోని కొత్తపాలెం గ్రామంలో లింగాల కమల్‌రాజ్‌ని గెలిపించాలని కోరుతూ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల కమిటీ అధ్యక్షుడు పంబి సాంబశివరావు, ఎంపీపీ దేవరకొండ శిరీష, జెడ్పీటీసీ శీలం కవిత, సర్పంచ్‌లు కత్తి నాగమణి, మొగిలి అప్పారావు, కలపాల ప్రవీణ్, కొట్టె రామయ్య, హరిశివ, వసంతరావు, కొండలరావు, వీరయ్య, షేక్ హుస్సేన్, దేవరకొండ చిరంజీవి, పాల్గొన్నారు.

సాంకేతిక హంగులతో..

క్యూఆర్‌కోడ్‌తో ఓటరుకార్డులు
- తుది జాబితా విడుదల
- పెరిగిన ఓటర్లు..

సత్తుపల్లిటౌన్: సాంకేతిక హంగులతో కొత్త ఓటరు కార్డులు వచ్చాయి. ఈ కార్డుల్లో క్యూఆర్‌కోడ్ కూడా ఉంది. ఆకర్షణీయంగా కొత్త ఓటరు కార్డులు ఉండటంతో ఓటర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పది అంకెల ప్రామాణిక సీరిస్‌తో వచ్చాయి. వీటిని తపాలాశాఖ ద్వారా రిజిస్టర్ పోస్టు ద్వారా ఓటర్లకు పంపిణీ చేస్తున్నారు.

పెరిగిన ఓటర్లు...

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం మరో అనుబంధ ఓటర్ల తుదిజాబితాను విడుదల చేసింది. దీంతో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. గతంతో పోల్చితే సత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గాలలో కొత్త ఓటర్లు పెరిగారు. సత్తుపల్లిలో గతంలో 2,38,621 మంది ఓటర్లు ఉండగా ప్రస్తుతం 2,43,118కి పెరిగారు. మధిరలో 2,18,585 మంది ఓటర్లు ఉండగా.. 2,21,326కు, వైరాలో 1,90,755 మంది ఓటర్లు ఉండగా.. 1,93,069 మందికి పెరిగారు. ఈ క్రమంలో సత్తుపల్లిలో కొత్త ఓటర్లు 4,497 మంది, మధిరలో 2,741 మంది, వైరాలో 2,314 మంది చొప్పున కొత్త ఓటర్లు ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఈ మూడు నియోజకవర్గాలలోను మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లే కీలకం కానున్నారు.



క్యూ ఆర్ కోడ్‌తో కొత్త ఓటరు కార్డు



రంగురంగుల్లో ఓటరు కార్డు


పంపిణీకి సిద్ధంగా ఉన్న కొత్త ఓటరు కార్డులు

స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

కల్లూరు రూరల్: ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలని పోలీస్ అధికారులు తెలిపారు. ఎన్నికలను పురస్కరించుకొని మంగళవారం కల్లూరు మండలంలోని కప్పలబంధం, లక్ష్మీపురం, వెస్ట్ లోకవరం గ్రామాల్లో భద్రత బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కల్లూరు ఏసీపీ రామానుజన్, సీఐ హనూక్, ఎస్సై రఘు , అసిస్టెంట్ కమెండెంట్ రాజు, 35 సీఆర్ పీఎఫ్ ఫోర్స్ పాల్గొన్నారు.


ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

కార్తీకమాస పూజలు ప్రారంభం

సత్తుపల్లిటౌన్: కార్తీకమాస పూజలు మంగళవారం భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తెల్లవారుజామున మహిళలు తలంటూ స్నానాలు ఆచరించి ఇల్లు, ఆలయాలలో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉపవాస దీక్షలు ఆచరించారు. సాయంత్రం ఆకాశ దీపానికి పూజలు చేశారు.


ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

అలరిస్తున్న బాలోత్సవ్


మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు నాగేశ్వరరావు, పక్కన నిర్వాహకులు


నృత్యం చేస్తున్న విద్యార్థినులు

మధిర: ఖమ్మం జిల్లా మధిరలో రామభక్త సీతయ్య కళాపరిషత్ ఆధ్వర్యాన జరుగుతున్న జాతీయ స్థాయి మధిర బాలోత్సవ్ పోటీల్లో చిన్నారులు సత్తా చాటుతున్నారు. రెండోరోజైన మంగళవారం నీతి పద్యాలు, నీ సత్తా చాటుకో విభాగాల్లో పోటీలు నిర్వహించగా, చిన్నారులు పద్యాలు ఆలపించారు. ఇక సంగీత పరికరాల ద్వారా ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థుల్లో పలువురికి సీపీఐ జాతీయ నాయకుడు పువ్వాడ నాగేశ్వరరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాపరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, బాబ్లాతోపాటు గుర్రాల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో చదవండి..

సత్తుపల్లిటౌన్: బాల్యం నుంచి ఉన్నత లక్ష్యంతో చదివి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జి పి.అరుణకుమారి అన్నారు. పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన సమావేశంలో న్యాయవాదులు వెంకట్రావ్, హెచ్ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.


మాట్లాడుతున్న సివిల్ జడ్జి పి.అరుణకుమారి

రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి చేశా..

- సంక్రాంతి కల్లా దళితబంధు అమలు చేయిస్తా
- బీఆర్ఎస్ సత్తుపల్లి అభ్యర్థి సండ్ర


సత్తుపల్లి: ప్రచారంలో మాట్లాడుతున్న సండ్ర వెంకటవీరయ్య


వేంసూరు: ప్రచారం చేస్తున్న ఎంపీ బండి పార్థసారధిరెడ్డి

సత్తుపల్లి: సత్తుపల్లి నియోజకవర్గాన్ని రూ.1,000 కోట్లతో అభివృద్ధి చేశానని, నాల్గవసారి ఓటు వేసి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సత్తుపల్లి మండలం కిష్టారం, చెరుకుపల్లి, యాతాలకుంట, రేగళ్లపాడు, బుగ్గపాడు, రుద్రాక్షపల్లి, కాకర్లపల్లి గ్రామాలలో మంగళవారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రతీ ఒక్క దళిత కుటుంబానికి సంక్రాంతి పండుగ కల్లా దళితబంధు అమలు చేసి తీరుతానని, లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో ఓటు అడగనన్నారు. సీతారామ ప్రాజెక్టు కింద భూము కోల్పోయిన వారికి పరిహారం అందుతుందని, ఎన్నికల కోడ్ అనంతరం మిగిలినవారందరికి వస్తుందన్నారు. పలుచోట్ల బీఆర్ఎస్ పార్టీలో చేరికలు జరిగాయి. ఎంపీపీ దొడ్డా హైమావతి, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, పాలకుర్తి సునీతరాజు, ఇరపా లలిత, మోదుగు పుల్లారావు, శివబాబు, కంచర్ల రమాదేవి, కంచర్ల నాగయ్య, పెద్దిరాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.
కల్లూరు/ కల్లూరు రూరల్/వేంసూరు: సండ్ర వెంకటవీరయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారధిరెడ్డి కోరారు. కల్లూరు, వేంసూరు మండలాల్లో ఆత్మీయ సమ్మేళనాలు, ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు. జెడ్పీటీసీ కట్ట అజయ్‌కుమార్, మండలాధ్యక్షుడు పాలెపు రామారావు, మండల రైతు సమితి కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి ఇస్మాయిల్ , గొర్ల సంజీవరెడ్డి, సర్పంచ్‌లు శీలం సత్య నారాయణరెడ్డి, నందిగామ ప్రసాద్, లక్ష్మీకాంతమ్మ, నామారాధమ్మ, మూడు కుమారి, గాయం సద్గుణవతి, రావురి రమదేవి, నాయకులు అచ్చయ్య , లాజర్ , వెంకటేశ్వరావు, మేకల కృష్ణ, కమ్లి, లక్ష్మణరావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సండ్ర తనయులు ప్రచారం

తల్లాడ: సండ్ర వెంకటవీరయ్యను గెలిపించాలని కోరుతూ సండ్ర కుమారులు భార్గవ్, తేజలు అన్నారుగూడెంలో గ్రామంలో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. ఎంపీపీ దొడ్డా శ్రీనువాసరావు, నాయకులు దూపాటి నరేష్‌రాజు, శీలం శ్రీనివాసరెడ్డి, కె.శశికుమార్, దొడ్డా చిన్న శ్రీను, మారెళ్ల దేవేందర్, కోసూరి వెంకటనరసింహారావు పాల్గొన్నారు.

భట్టిని గెలిపిస్తే మధిరకు మహర్దశ


మధిర: ప్రచారం నిర్వహిస్తున్న మల్లు నందిని విక్రమార్క


ఎర్రుపాలెం: ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మధిర: మధిర నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లు భట్టి విక్రమార్కని గెలిపిస్తే రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మధిరకు మహర్దశ ఉంటుందని భట్టి సతీమణి మల్లు నందిని విక్రమార్క తెలిపారు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో మంగళవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి భట్టి విక్రమార్క చేసిన కృషిని గుర్తించి మరోసారి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఇంటికి వెళ్లి ఆమె బొట్టు పెట్టి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల హామీ పత్రాలను ఓటర్లకు అందజేశారు. అన్ని వర్గాల ప్రజలు ప్రజా ప్రభుత్వ ఏర్పాటు కోసం సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కోనా ధని కుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు, నాయకులు సూరంశెట్టి కిషోర్, రంగా శ్రీనివాసరావు, దేవిశెట్టి రంగారావు, బొల్లెద్దు రాజేంద్ర, నాగేశ్వరరావు, ఆదిమూలం శ్రీను పాల్గొన్నారు.
ఎర్రుపాలెం: భట్టి విక్రమార్కను భారీ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండల నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేదలకు మేలు జరుగుతుందని వివరించారు. నాయకులు సూరంశెట్టి భాస్కరరావు, మల్లెల లక్ష్మణరావు, కంచర్ల వెంకటనర్సయ్య, షేక్ షాబాష్, బుర్రా వెంకటనారాయణ, బాబు, జానకి శివ, షేక్ తురాబా, సూరంశెట్టి రాజేష్, బాజీ, బుడే, మహబూ, వేములపల్లి వాసు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విస్తృతంగా నాయకుల ప్రచారం

కారేపల్లి: కారు గుర్తుకు ఓటు వేసి వైరాలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేయాలని కోరుతూ వైరా బీఆర్ఎస్ అభ్యర్థి బాణోతు మదన్‌లాల్ కారేపల్లి మండలంలో మంగళవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ మాలోతు శకుంతల, జెడ్పీటీసీ వాంకుడోతు జగన్ నాయక్, మండలాధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, వైఎస్ ఎంపీపీ శ్రీనివాసరావు, సంతగుడి చైర్మన్ ఐలయ్య పాల్గొన్నారు.

బీజేపీ నాయకులు..

సత్తుపల్లిరూరల్: మండలంలోని కిష్టారం గ్రామంలో గడపగడపకు బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. సత్తుపల్లి బీజేపీ అభ్యర్థి నంబూరి రామలింగేశ్వరరావు బీజేపీ మేనిఫెస్టోని ప్రజలకు వివరించారు. పార్టీ మండలాధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు జొన్నలగడ్డ నరేష్, లక్ష్మీనారాయణ, జనసేన పార్టీ మహిళా విభాగం నాయకురాలు అనూష పాల్గొన్నారు.
తల్లాడ: నంబూరి రామలింగేశ్వర్‌రావును గెలిపించాలనీ కోరుతూ తల్లాడలో మంగళవారం బీజేపీ రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి ఇన్‌చార్జ్ కనగాల వెంకట్రామయ్య ప్రచారం నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు, తేజావత్ బాలాజీ నాయక్, రాయల రమేష్, ఎల్లంకి సుదాకర్, జన సేన నాయకులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకుల ప్రచారం..

చింతకాని: సీపీఎం అభ్యర్థి పాలడుగు భాస్కర్‌ను గెలిపించాలని మండలపరిధిలోని గ్రామాల్లో సీపీఎం నాయకులు ప్రచారం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, నాయకులు రామారావు, మండల కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, జానికిరాములు, ఉన్నారు.
తల్లాడ: సత్తుపల్లి అసెంబ్లీ సీపీఎం అభ్యర్థి మాచర్ల భారతి గెలుపును కాంక్షిస్తూ మండలం మంగాపురం, అంబేడ్కర్ నగర్ గ్రామాల్లో సీపీఎం నాయకులు పొలాల్లో ప్రచారం నిర్వహించారు.
ఎర్రుపాలెం: పాలడుగు భాస్కర్‌ను గెలిపించాలని కోరుతూ పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్యతో ప్రచారం నిర్వహించారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్, పల్లెకంటి విల్సన్, గామాసు జోగయ్య, సగ్గుర్తి సంజీవరావు, రామిశెట్టి సురేష్, షేక్ నాగులమీరా, సుబ్బారెడ్డి, బసవయ్య, హుస్సేన్ రావు, తదితరులున్నారు.
కొణిజర్ల: సీపీఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరుతూ వైరా సీపీఎం అభ్యర్థి భూక్యా వీరభద్రం మండలంలోని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. నాయకులు బొంతురాంబాబు, తాళ్లపల్లి కృష్ణ, చెరుకుమల్లి చలపతిరావు, పుల్లూరి వెంకటేశ్వర్లు, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మేరుగురమణ, విజయ, దారగాని రాములు, బొమ్మగానిభాస్కర్ తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ నాయకులు..

తల్లాడ: తల్లాడ మండలంలో కాంగ్రెస్ సత్తుపల్లి అభ్యర్థి మట్టా రాగమయి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మిట్టపల్లి సర్పంచ్ మాగంటి కృష్ణయ్య కాంగ్రెస్‌లో చేరారు. నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, దగ్గుల రఘుపతిరెడ్డి, దుండేటి వీరారెడ్డి, పగడాల లచ్చిరెడ్డి, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, వడ్డే రామారావు, దగ్గుల నాగిరెడ్డి, రవి, పాసంగులపాటి లక్ష్మీనారాయణ, కొమ్మినేని వెంకటేశ్వర్లు, మారెళ్ల మల్లిఖార్జున్‌రావు, తుమ్మలపల్లి రమేష్, దశరథ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.
సత్తుపల్లి: ప్రలోభాలు పెట్టి ఆశావాహులను పార్టీ మార్చుకున్నారు కానీ, వారి వెంట ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీని వీడలేదని కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తోట సుజలరాణి, దండు ఆదినారాయణ, శ్రీనివాసరావు, శివవేణు, చల్లగుళ్ల నర్సింహారావు, అప్పారావు, గాదె చెన్నారావు, పద్మజ్యోతి, మౌలాలీ, కమల్‌పాషా, ప్రసాద్, రాంబాబు, కృష్ణారావు, సత్యనారాయణ, పాల్గొన్నారు.
కల్లూరు రూరల్: మట్టా రాగమయి గెలుపునకు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్ బత్తులపల్లిలో ప్రచారం చేశారు. ప్రధాన కార్యదర్శి చీమలదారి గోపి, వెంకటేష్, బ్రహ్మారెడ్డి, కృష్ణారెడ్డి, ఎలమారెడ్డి, వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరావు, వెంకటనరసయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.
కొణిజర్ల: తనను గెలిపిస్తే అందరికీ అండగా ఉంటానని వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్ మండలంలోని అమ్మపాలెంలో ఆయన మాట్లాడారు. షేక్‌గాలిబ్ పాషా, మూడ్ సిద్దునాయక్, గుమ్మా రోశయ్య, కోసూరి శ్రీనివాసరావు, రాంపూడి రోశయ్య, ఎంపీపీ గోసు మధు, రాయల పుల్లయ్య, ఎంపీటీసీలు గుండ్ల కోటేశ్వరావు, బి అనూష, సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు, మోష, సురేష్, తదితరులు పాల్గొన్నారు.
కారేపల్లి: కారేపల్లి మండలంలో సూర్యతండా, తవిసిబోడు గ్రామాల్లో వైరా కాంగ్రెస్ అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 200ల కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరారు. మంజుల, తలారి చంద్రప్రకాశ్, ఇమ్మడి తిరుపతిరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

భారత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకుని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మేరకు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి బోధనలు చేశారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల వేషధారణలు, నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. – సాక్షి నెట్‌వర్క్


సీతమ్మ వేషధారణలో చిన్నారి


కారేపల్లి: ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో..


వైరా: నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యూలిటిల్ ఫ్లవర్స్ యాజమాన్యం


వైరారూరల్: తాటిపూడి ప్రాథమిక పాఠశాలలో..


ఎర్రుపాలెం: నృత్యం చేస్తున్న విద్యార్థులు


తల్లాడ: జాతీయ నాయకులు వేషధారణలో అంగన్‌వాడీ చిన్నారులు


చింతకాని: లచ్చగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో..


సత్తుపల్లిరూరల్: ఉపాధ్యాయిలుగా మారి..

ఎన్నికలతో రాష్ట్రంలో పెను మార్పులు

ఏన్కూరు: రానున్న అసెంబ్లి ఎన్నికలలో రాష్ట్రంలోను, దేశంలోను పెనుమార్పులు సంభవించనున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు తెలిపారు. మండల కేంద్రంలో ఠాగూర్ కళ్యాణ మండపంలో కాంగ్రెస్, సీపీఐ నాయకులు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులందరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైరా కాంగ్రెస్ అభ్యర్థి రాందాస్‌నాయక్, నాయకులు ఎర్రబాబు, అడపా రామకోటయ్య, అమరనేని వీరభద్రం, రంజితుకుమార్, తాళ్లూరి అప్పారావు, కాంగ్రెస్ నాయకులు వేముల కృష్ణప్రసాదు, స్వర్ణ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

'స్టేషనరీ' పంపిణీ

వైరారూరల్: మండల పరిధిలోని గన్నవరం మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామానికి చెందిన యరమల నారాయణరెడ్డి ఎడ్యుకేషన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మంగళవారం పరీక్ష ప్యాడ్లు, నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. శీలం ఈశ్వరరెడ్డి, నవీన రెడ్డి, దైవిక ఇషాన్‌రెడ్డిలు సామగ్రిని పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి నాగశ్రీ, హెచ్ఎం వనజ, అంగన్వాడీ టీచర్ అనిత పాల్గొన్నారు.

సహకార సంఘ వారోత్సవాలు..

సత్తుపల్లిరూరల్: సహకార వారోత్సవాలలో భాగంగా మంగళవారం పట్టణంలోని వేంసూరు రోడ్డులో డీసీసీబీ బ్యాంక్ ఆవరణలో సహకార పతాకాన్ని డీసీసీబీ సీఈఓ సతీష్ ఆవిష్కరించారు. బ్రాంచ్ మేనేజర్ రజిత మాట్లాడుతూ... జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా సహకార వారోత్సవాలు జరుపుకుంటామని తెలిపారు. బ్యాంకు ద్వారా అభివృద్ధి చెందాలనుకున్న వారికి సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రాకేష్, రూప, క్రాంతికుమార్, సతీష్, విజయ్, ముస్తఫా పాల్గొన్నారు.


జెండా ఆవిష్కరణలో సీఈఓ సతీష్, సిబ్బంది